ఆర్‌బిఐ/2006-07/167

డిబిఒడి.నెం.బిపి.40/21.04.158/2006-07

అన్ని షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులకు

(ఆర్.ఆర్.బి.లను మినహాయించి)

ఆర్యా,

## బ్యాంకుల యొక్క ఆర్థిక సేవలను అవుట్ సోర్సింగ్‌కు అప్పగించే విషయంలో నష్టభయ నిర్వహణ మరియు ప్రవర్తన నియమావళికి సంబంధించి బ్యాంకులు పాటించవలసిన మార్గదర్శక సూత్రాలు

బ్యాంకులు అవుట్ సోర్సింగ్‌ను విస్తృతంగా వినియోగిస్తున్నందున, భారతీయ రిజర్వు బ్యాంకు అవుట్ సోర్సింగ్ సేవల వల్ల రాగల నష్టభయాన్ని ఎదుర్కోవటానికి గాను డిసెంబరు 6, 2005న ముసాయిదా మార్గదర్శక నిబంధనలను రూపొందించి జారీచేసింది. వివిధ సంబంధిత వర్గాల సలహాలను పరిగణనలోకి తీసుకొని ఈ ముసాయిదా మార్గదర్శక నిబంధనలు తగిన విధంగా మార్పులు చేయబడ్డాయి.

2. బ్యాంకులు, వాణిజ్య పరమైన కోణంతో సహా, అన్ని సంబంధిత అంశాలను పరిగణించి, వాంఛనీయతను దృష్టిలో ఉంచుకొని, ఆర్థిక సేవలను వేగవంతం చేయడానికి వీలుగా అవుట్ సోర్సింగ్ చేపట్టే విషయంలో నిర్ణయం తీసుకోవాలనేది గమనార్హం, ఒక బ్యాంకు ఆర్థిక సేవలను వేగవంతం చేయడానికి, అవుట్ సోర్సింగ్ విధానాన్ని చేపట్టే విషయంలో స్వంత నిర్ణయం తీసుకొన్నప్పటికీ, ఆ అవుట్ సోర్సింగ్ విధానంలో తలెత్తే నష్టభయాలను ఎదుర్కోవడానికి ఈ మార్గదర్శకాలలో వివరించిన పద్ధతుల ద్వారా ఎదుర్కోవడానికి అవసరమైన పరిరక్షణ చర్యలను తీసుకోవాలి. అవుట్ సోర్సింగ్ విధానంలో ఎదురయే నష్టభయాలను సమర్థవంతంగా నిర్వహించుకోవడానికిగాను బ్యాంకులు అనుసరించటానికి నిర్దేశించిన మార్గదర్శకాలను అనుబంధంలో పొందుపరచడమైనది.

3. ఈ మార్గదర్శక సూత్రాలు ఆర్థిక సేవల అవుట్ సోర్సింగ్ విధానంలో తలెత్తే నష్టభయాలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సంబంధించినవే తప్ప సాంకేతిక పరమైన అంశాలు గానీ, వార్తాహరుల వినియోగం, సిబ్బంది సేవలు, బ్యాంకు ఆవరణను పరిశుభ్రంగా ఉంచడం, పర్యవేక్షణ సేవలు, ఆవరణ యొక్క రక్షణ, రికార్డుల తరలింపు మరియు భద్రతకు సంబంధించిన అంశాల పరిష్కారానికి ఉద్దేశించినవి కావు.

4. ఆడిట్‌కు సంబంధించిన ఛార్టర్డ్ అకౌంటెంట్ సంస్థలకు అప్పగించిన వ్యవహారాలపై సంబంధిత నిర్దేశాలు/బ్యాంకు వ్యవహారాల పర్యవేక్షణ శాఖ చే రూపొందించబడిన విధానం ద్వారా అదుపును కొనసాగించాలి.

5. అనుబంధంలోని పేరా 5.5.1 లోని అవుట్ సోర్సింగ్ ఒప్పందాలకు సంబంధించిన షరతులలో రిజర్వు బ్యాంకు, లేదా రిజర్వు బ్యాంకు యొక్క అధీకృత వ్యక్తులు కావలసిన సమాచారాన్ని

పొందటానికి/అవుట్‌సోర్సింగ్‌కు సంబంధించిన సర్వీసు ప్రొవైడర్ ద్వారా సహేతుకమైన వ్యవధి లోపల కావలసిన రికార్డులను పొందటానికి అనుమతించే క్లాజులను చేర్చడంలో బ్యాంకులు శ్రద్ధవహించాలి.

మీ విశ్వాస పాత్రుడు

(ప్రశాంత్ శరణ్ )

ఛీఫ్ జనరల్ మేనేజర్ ఇన్‌ఛార్జి